23నుంచి భారత్ అమెరికా వాణిజ్య చర్చలు




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

హిందీ జబర్దస్తీ కుదరదు: ఉద్ధవ్




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 112 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 20 ఏప్రిల్ 2025




- ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి
- మూసీరివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు
- జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సిఎం రేవంత్

## అభివృద్దిలో ప్రపంచంతోనే
# తెలంగాణ పోటీ

**హైదరాబాద్,19(పిసిడబ్ల్యూ న్యూస్):** అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్‌ఆర్‌ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో

వివరాలు 2లో

## సమతుల ఆహారంతో పాటు, తగిన
# వ్యాయామంతోనే ఆరోగ్యం

- ఇవే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష
- వరల్డ్ లివర్ డే కార్యక్రమంలో అమిత్ షా




**హైదరాబాద్,19(పిసిడబ్ల్యూ న్యూస్):**సమతుల ఆహారంతో పాటు, తగిన వ్యాయామంతోనే ఆరోగ్యంగా ఉండగలమిని కేంద్రహోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. దేశ యువత ఆరోగ్యంపై దృష్టిసారిం చాలని సూచించారు. దానివల్ల మరో 40-50 ఏళ్లు జీవించి, దేశ వృద్ధికి దోహదం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా దిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... తన వెయిట్ లాస్ జర్నీని వెల్లడించారు. తాను పాటిస్తోన్న జీవనశైలిని మంత్రి వెల్లడించారు. తగిన నిద్రపోవాలి. నీరు, శరీరానికి సరిపడే పౌష్టికాహారం తీసుకోవాలి. ఇక రోజూ చేసే వ్యాయామం నాకెంతో ఉపయోగపడింది. అందుకే నేను ఇప్పుడు మీ ముందు ఇలా నిల్చున్నాను.

వివరాలు 2లో

## నాన్న లేకున్నా..అమ్మ కష్టపడి
# చదివిస్తోంది

- అమ్మకోసం ఇకనుంచి మంచిగా చదువుకుంటా
- కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం
- భావోద్వేగానికి గురైన హరీష్ రావు



**సిద్దిపేట,19(పిసిడబ్ల్యూ న్యూస్):** ముక్కు పచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి..

వివరాలు 2లో



## వరుసగా తొమ్మిదోసారి బిజెడి అధ్యక్షుడిగా నవీన్

- బిజెపి అసత్య కథనాలను నిలదీయాలని పిలుపు

**భువనేశ్వర్,19(పిసిడబ్ల్యూ న్యూస్):** ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ బిజెడి అధ్యక్షుడిగా వరుసగా తొమ్మిదవసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం బిజెడి పార్టీ కార్యకర్తలకు బిజెపి తప్పుడు కథనాలను బయటపెట్టాలని పిలుపునిచ్చారు. బిజెడి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో శంఖ భవన్‌లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆ పార్టీ సంస్థాగత ఎన్నికల

వివరాలు 2లో

## చర్యలు అందరిపైనా..
# తనపైనేనా..

- మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్



**హైదరాబాద్,19(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం తీరును ప్రతిపక్ష పార్టీలు సహా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు ఎండగడుతున్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ కు తెలంగాణ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు పంపిన నోటీసులపై స్మితా సబర్వాల్ తాజాగా స్పందించారు. గచ్చిబౌలి పోలీసులకు తాను పూర్తిగా

వివరాలు 2లో



## తెలంగాణలో రెండ్రోజులు వర్షాలు

- ఉరుములు, మెరుపులతో పడే ఛాన్స్

**హైదరాబాద్,19(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణలో రానున్న రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం హెచ్చరించింది. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటు- చేసుకోనున్నట్లు- తెలిపింది. ఈ నేపథ్యంలో ఈదురుగాలులు, వడగండ్ల వానలు కూడా కురిసే అవకాశముందని పేర్కొంది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి

వివరాలు 2లో

## మరోమారు హైడ్రా దూకుడు

- ఎపి ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత
- మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు



**హైదరాబాద్,19(పిసిడబ్ల్యూ న్యూస్):** హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు.ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను

వివరాలు 2లో

## ధాన్యం ఉత్పత్తిపై
# తలో మాట!

- 127 లక్షల టన్నుల ఉత్పత్తి అన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- 137 లక్షల టన్నులంటున్న పౌరసరఫరాల శాఖ
- కొనుగోళ్లలో కోతకే తేడాలా అన్న అనుమానాలు



**హైదరాబాద్,19(పిసిడబ్ల్యూ న్యూస్):** యాసంగి ధాన్యం ఉత్పత్తిపై మంత్రి ఉత్తమ్ ఒక మాట చెప్తుంటే.. పౌరసరఫరాలశాఖ మరో మాట చెప్తున్నది. సివిల్‌సైప్లై భవన్‌లో శనివారం ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించిన మంత్రి.. ఈ యాసంగిలో 127.50 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. పౌరసరఫరాల శాఖ మాత్రం ఈ సీజన్‌లో 137.10 లక్షల టన్నుల దిగుబడిని అంచనా వేస్తున్నట్టు పేర్కొంది.

వివరాలు 2లో

# అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ

(మొదటి పేజీ తరువాయి)

పోటీ-పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ-, ఫార్మా రంగంలో సాధించా ల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణ కు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటు-తో ప్రపంచంతోనే మనం పోటీ- పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# వరుసగా తొమ్మిదోసారి బిజెడి అధ్యక్షుడిగా నవీన్

(మొదటి పేజీ తరువాయి)

రిటర్నింగ్ అధికారి పి.కె దేబ్.. నవీన్ పట్నాయక్‌ను ఆ పార్టీ అధ్యక్షుడిగా ప్రకటించారు. ఆయన అధ్యక్షుడిగా ఎన్ని-కై-న తర్వాత పార్టీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో మన పార్టీకి ఎక్కువ ఓట్లు- వచ్చినప్పటికీ మనం స్వల్ప తేడాతో ఓటమిని అంగీకరించాము. ఎందుకంటే బిజెపి చేసిన తప్పుడు కథనాలను సమర్థవంతంగా ఎదుర్కొనలేకపోయాము. ఈ తప్పుడు కథనాల్ని బయట పెట్టడంలో మనం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి. సోషల్ మీడియాను మెరుగుపరచుకోవాలి. టెక్నాలజీ సహాయంతో ప్రజలకు నిజం చెప్పాలి. -టె-క్నాలజీ లేకుండా ప్రజలకు చేరువ కాలేము’ అని ఆయన అన్నారు. ??నాకు బిజెడి కార్యకర్తలపై నమ్మకం ఉంది. వారే మన సేవా సందేశాన్ని ప్రతి గ్రామానికి చేరవేస్తారు అని పట్నాయక్ అన్నారు. తన తండ్రి బిజు పట్నాయక్ భావజాలం బిజెడికి మార్గదర్శక సూత్రంగా కొనసాగుతోందని అన్నారు.

# చర్యలు అందరిపైనా..తనపైనేనా..

(మొదటి పేజీ తరువాయి)

సహకరించినట్లు- చెప్పారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు- తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు- స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న ’హాయ్ హైదరాబాద్’ అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీటీ-÷-వట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ- అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు బీఎన్ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీ-సులు పంపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసిన పోలీసులు విచారణకు పిలుస్తున్నారు.


# తెలంగాణలో రెండ్రోజులు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఇక హైదరాబాద్ నగరంలో, నిన్నటితో పోలిస్తే నేడు వర్ష తీవ్రత కొంత తక్కువగానే ఉంటు-ందని ’తెలంగాణ వెదర్ మ్యాన్’ అంచనా వేశారు. అయితే నగర పరిధిలోని ఘట్‌కేసర్, కీసర, దమ్మాయిగూడ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశముందని తెలిపారు. కాప్రా, సైనిక్‌పురి, నాచారం, మల్లాపూర్, ఈసీఐఎల్, చెర్లపల్లి, నారపల్లి, బోడుప్పల్, నేరేడ్‌మెట్, యాప్రాల్ వంటి ప్రాంతాల్లో వచ్చే రెండు గంటల్లో వర్ష ప్రభావం కనిపించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# హిందీ జబర్ధస్తీ కుదరదు: ఉద్ధవ్

**ముంబయి, ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** మహారాష్ట్రంలో హిందీని బలవంతంగా రుద్దడాన్ని సహించేది లేదు. అనుమతించేది లేదని శివసేన (యు) నేత బాలాసాహెబ్ థాకరే కేంద్రాన్ని హెచ్చరించారు. మహారాష్ట్రలోని ప్రభుత్వం ఇటీవలే 1 వ తరగతి నుంచి 5వ తరగతి వరకూ విద్యార్థులకు తప్పనిసరి మూడో లాంగ్వేజ్‌గా చేసింది. దీనిపై ఉద్ధవ్ స్పందించారు. స్థానికంగా ఆయన భారతీయ కామ్‌గార్ సేన కార్యక్రమంలో శనివారం మాట్లాడారు. ఉద్ధవ్ పార్టీకి ఇది వర్కర్ల విభాగంగా ఉంది. తమకు హిందీ అంటే అయిష్టత లేదని, అయితే హిందీని బలవంతం చేయడానికి తాము వ్యతిరేకమని , మరాఠాకే ప్రాధాన్యత ఉండాలని స్పష్టం చేశారు.



# సమతుల ఆహారంతో పాటు, తగిన వ్యాయామంతోనే ఆరోగ్యం

(మొదటి పేజీ తరువాయి)

నేను ఎలాంటి అల్లోపతి మందులు, ఇన్సులిన్ తీసుకోవడం లేదు. 2020 నుంచి కొనసాగుతోన్న ఈ తరహా వెయిట్ లాస్ జర్నీలో.. నిద్ర, వ్యాయామం అత్యంత కీలకం. వాటిని అంతా సీరియస్‌గా తీసుకోవాలి. శరీరం కోసం రెండు గంటల వ్యాయామం, మెదడు ఆరోగ్యం కోసం ఆరు గంటల నిద్ర ఉండాలి. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నా అనుభవం నుంచి ఇదంతా చెప్తున్నానని మంత్రి వెల్లడించారు. ఇదివరకు ప్రధాని మోదీ కూడా ఇలాంటి సూచనలే చేసిన సంగతి తెలిసిందే. తమ అదనపు బరువును తగ్గించుకోవాలని ప్రజలకు మోదీ సూచించారు. అనేక వ్యాధులకు ఊబకాయమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా, వంటనూనెల వినియోగాన్ని 10 శాతం తగ్గించడం ద్వారా శరీరంలోని అధిక కొవ్వును కరిగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మన జీవనశైలితో ముడిపడిన వ్యాధులతో మన ఆరోగ్యానికి భారీ ముప్పు పొంచిఉంది. ఊబకాయం వాటిల్లో ఒకటి. ఇది అనేక వ్యాధులకు మూలకారణంగా నిలుస్తోంది. 2050 నాటికి దేశంలో ఊబకాయుల సంఖ్య 44 కోట్లకు చేరుతుందని ఓ నివేదిక పేర్కొంది. ఈ సంఖ్య చాలా పెద్దది..భయపెట్టేది. నివేదికలోని అంశం వాస్తవరూపం దాలిస్తే..ప్రతిముగ్గురిలో ఒకరు ఊబకాయంతో బాధపడతారు. ఈ పరిస్థితి తలెత్తకుండా ప్రజలు తమ ప్రయత్నాన్ని ప్రారంభించాలి. అదేవిధంగా వంటనూనెల వాడకాన్ని 10 శాతం తగ్గించాలని గతంలోనే సూచించా. వంటనూనెల కొనుగోలును 10 శాతం తగ్గిస్తామంటూ ప్రతిఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలి. క్రమం తప్పకుండా చేసే వ్యాయామం, సైక్లింగ్‌తో ఊబకాయం దూరమవుతుంది‘ అని మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే.

# నాన్న లేకున్నా..అమ్మ కష్టపడి చదివిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్‌లో ఎదగాలి’ అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పటినుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పటినుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చో బెట్టుకుని ఆ పాపను ఓదార్చారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మనాన్నల గౌరవాన్ని తమకు అర్థమ య్యేట్టు- చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు- చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ధాన్యం ఉత్పత్తిపై తలోమాట!

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి, అధికారుల మధ్య ఏకంగా 10 లక్షల టన్నుల ధాన్యం తేడా ఉండటం గమనార్హం. ధాన్యం కొనుగోళ్లలో కోత పెట్టేందుకే దిగుబడిని తక్కువగా అంచనా వేస్తున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సమీక్షలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో యాసంగి సీజన్‌లో రికార్డ్‌స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అవుతుందని పేరొన్నారు. ఇందుకు తగ్గట్టుగానే మొత్తం ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్టు తెలిపారు. ఈ యాసంగి సీజన్‌లో 57 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా 127.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేస్తున్నామని అన్నారు. ఇందులో 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. ఈ సంవత్సరం వానకాలం, యాసంగి సీజన్‌లు కలిపి 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని చెప్పారు.శుక్రవారం నాటికి 8.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరగా ఇప్పటికే 5.77 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని వెల్లడించారు. ఇందులో సన్నరకాలు 3.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉండగా 1.98 లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డు రకాలని వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో 2.74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సిద్ధంగా ఉందని చెప్పారు. 8,329 కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించగా, ఇప్పటికే 7,337 కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. 17.5 కోట్ల గన్నీ బ్యాగులు అవసరం ఉండగా 9.45 కోట్లు కొత్తవి, 8.05 కోట్లు పాతవి ఏర్పాటుచేస్తున్నామని అన్నారు.


# ప్రజలకు అండగా గులాబీ జెండా

- సన్నాహక సమావేశంలో నిరంజన్ రెడ్డి

**జోగులాంబ ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజలకు అండగా గులాబీ జెండా ఎల్లప్పుడూ ఉంటుందని, ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకొంటుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈనెల 27న వరంగల్‌లోజరిగే రజతోత్సవ సభకు భారీగా జన సమీకరణలో భాగంగా శనివారం కేటి దొడ్డి మండలం పా గుంట గ్రామం వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు-చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామం నుంచి గులాబీ జాతరకు దండుగా కదలి రావాలని పిలుపునిచ్చారు. సభకు వచ్చే ముందు ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేయాలన్నారు. రాష్ట్ర ఏర్పాటు- నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాటు-పడ్డారని వివరించారు. రాష్ట్ర ఏర్పాటు- కోసం పదవులను సైతం లెక్కచేయక చావు దాక వెళ్లి తెలంగాణను సాధించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. ?కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని లక్ష్యంతో అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిఈపారు. 25 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రస్థానాన్ని రజతోత్సవ సభ ద్వారా భావితరాలకు స్ఫూర్తి కలిగించేందుకు సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేసీఆర్ విలువ బీఆర్ఎస్ అవసరం ప్రస్తుతం ప్రజలకు తెలిసి వచ్చిందన్నారు. ఉమిత్యాల తండాకు చెందిన కొంతమంది యువకులు మాజీ మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నాయకులు బాస్ హనుమంతు నాయుడు, నాగరిదొడ్డి వెంకట రాములు, కురువ పల్లయ్య ,చక్రధరరావు, శ్రీరాములు , మోనేష్ తదితరులు పాల్గొన్నారు.

# 23నుంచి భారత్ అమెరికా వాణిజ్య చర్చలు

- టారీఫ్ విధింపుల దశలో అత్యంత కీలకం
- ట్రంప్ దెబ్బ నుంచి ఉపశమనానికి దారి
- డీల్ ఖరారుకు అగర్వాల్ బృందం కసరత్తు



**న్యూఢిల్లీ :ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత్ అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఈ నెల 23వ తేదీ నుంచి జరుగుతాయి. ట్రంప్ భారీ స్థాయి సుంకాలు , ప్రపంచవ్యాప్త వాణిజ్య ప్రచ్ఛన్న పోరు దశలో ఇరుదేశాల మధ్య సంప్రదింపులు కీలక పరిణామం అయ్యాయి. ట్రంప్ 2 దశలో కూడా అమెరికా భారతదేశంతో పటిష్ట వాణిజ్య బంధానికి ఉత్సాహం చూపుతోంది. ఇప్పటికే అమెరికా ఈ దిశలో భారత్‌తో వాణిజ్య ఒప్పంద సంబంధిత నియమ నిబంధనలు ( టిఎంఆర్) ఖరారుకు సిద్ధం అవుతోంది. ం ఇందులో భాగంగా టారిఫ్‌లు, నాన్ టారిఫ్ విషయాలు, కస్టమ్స్ సరళీకృతం వంటి పలు అంశాలతో మొత్త 19 అధ్యాయాల ఒప్పందం కుదురుతుందని భావిస్తున్నారు.

# మరోమారు హైడ్రా దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించక పోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు- సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాధుడే లేడని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రగతి తరపున గతం-వర్తమానము -భవిష్యత్తు’ అనే అంశంపై జరిగిన సదస్సు...

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సంస్థలకు ప్రాంతేతరుల పేర్లు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడానికి తెలంగాణ వికాస సమితి తీవ్రంగా నిరసించింది. తాము ఏ ప్రాంతానికి, ఏ సామాజిక వర్గానికి వ్యతిరేకం కాదని ... అయితే తెలంగాణ అస్తిత్వ పోరాటాన్ని, ఆకాంక్షలను గౌరవించాలని కోరింది. ప్రాంతేతరుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా, తెలంగాణలో వారి పేర్లు, విగ్రహాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించిన విషయాన్ని గుర్తు చేసింది. ఈ మేరకు తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని కృషిభవన్‌లో శనివారం సాయంత్రం ‘తెలంగాణ రాష్ట్ర ప్రగతి గతం-వర్తమానము-భవిష్యత్తు’ అనే అంశంపై జరిగిన సదస్సులో తీర్మానించారు. ఈ సదస్సులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం మాజీ వీసీ ప్రొఫెసర్ సీతారాం రావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక అవరోధాలను ఎదుర్కొంటూనే అభివృద్ధిపథంలో పయనించిందని అభిప్రాయపడ్డారు. గత పదేళ్ల కాలంలో విద్య, వైద్య రంగాన్ని మినహాయిస్తే మిగితా అన్నిరంగాల్లో ప్రగతి గెంతు లా కాకుండా పోల్‌వాల్ట్ జంప్‌లా దూసుకెళ్లిందన్నారు.తెలంగాణలో అభివృద్ధితో పాటు ఆదేశిక సూత్రాల అమలు కూడా సవ్యంగా జరిగింది. ఆర్థిక నిపుణులు, విశ్లేషకులు డి. పాపారావు మాట్లాడుతూ.. గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాల కోసం రూ. 10.21 లక్షల కోట్లు ఖర్చు చేశారని, దీనికి అదనంగా కేంద్రం నుంచి కేవలం రూ. 47, 312 కోట్లు మాత్రమే జత చేసింది. తెలంగాణకు నుంచి కేంద్రానికి పన్నుల రూపంలో వెళ్లే ఆదాయంలో రూ.100లో రూ. కేవలం16 రూపాయలు మాత్రమే తిరిగి ఇచ్చింది. ఇటీవల ద్రవ్యోల్బణం తగ్గిందని ప్రస్తుత ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంటున్నదని, కానీ దీని వెనుకున్న ప్రమాదాన్ని గమనించడం హెచ్చరించారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గడం దీనికి కారణం. ఇటీవలి తాజా గణాంకాలు చూస్తే ఈ విషయం బోధపడుతుందన్నారు. తలసరి ఆదాయం తగ్గుదల, జీఎస్టీ మార్చి నెలలో సున్నా శాతం నమోదవడం ఈ ప్రమాదానికి సంకేతాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరిచి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కోరారు. తెలంగాణ వికాస సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎర్రోజు శ్రీనివాస్ మాట్లాడుతూ... ఉమ్మడి కరీంనగర్ ప్రాంతానికి ప్రత్యేకమైన చరిత్ర ఉన్నదన్నారు. అనాథి నుంచి అన్యాయంపై తిరగబడే తత్వం ఈ నేలది. షోడశ జనపథాల్లో వింద్యా పర్వతాలకు ఈవల దక్షిణాపథంలో ఉన్న ఉన్న ఏకైక జనపథం అశ్మక ఇక్కడిదే. ఇక్కడ జరిగిన పోరాటాలన్నీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సహా మానవాభివృద్ధికి దోహదపడ్డాయన్నారు. తెలంగాణ వస్తే ఏమొచ్చింది? ప్రజల జీవన ప్రమాణాలు, వ్యవసాయ రంగం, రైతుల స్థితిగతులు, కార్మికులు, నిరుద్యోగుల సమస్యలు ఇలా అనేక సమస్య గురించి అనేక సమావేశాలు నిర్వహించాం. దానికి కొనసాగింపుగానే ఈ సదస్సు నిర్వహించాం. ఈ సదస్సు భవిష్యత్తు తెలంగాణ, రాష్ట్ర ప్రగతికి దోహదపడుతుందని భావిస్తున్నాం. ఈ సదస్సుకు వచ్చిన వివిధ రంగాల నిపుణుల సూచనలు రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడుతాయన్నారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు యం. విజయానంద్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం ప్రారంభించినప్పుడు ఇది విచ్ఛిన్నకర ఉద్యమమని, దేశ సమగ్రతను దెబ్బతీస్తుందని ఆదర్శాలు వల్లించి అడ్డుకోవాలని చూశారు. కానీ ఉవ్వెత్తున లేచిన ఆ ఉద్యమమే రాష్ట్రాన్ని సాధించుకుని దేశానికి మోడల్‌గా నిలిచిందన్నారు. వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు హెచ్. రవీందర్ మాట్లాడుతూ.. తెలంగాణలోని వివిధ వర్గాలు ప్రజలు వారి వారి ఆకాంక్షలు నెరవేర్చుకోవడానికి ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ పదకొండు ఏండ్ల కాలంలో వారి ఆకాంక్షలు నెరవేరాయా? లేదా? ప్రగతి, అభివృద్ధి ఏ దిశలో పయనిస్తున్నాయనే అనే విషయాలను మదించడానికి తెలంగాణ వికాస సమితి పనిచేస్తుందన్నారు. ఈ క్రమంలో ఇటీవల హైదరాబాద్‌లో రాష్ట్ర బడ్జెట్ 2025-26 పై అన్నిపార్టీల ప్రతినిధులు, ఆర్థిక నిపుణులు, విశ్లేషకులతో విజయవంతంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. దానికి కొనసాగింపుగానే తెలంగాణ వివిధ జిల్లాల్లో సదస్సులు నిర్వహించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఈ సదస్సు నిర్వహించామన్నారు. సీనియర్ జర్నలిస్ట్ పి. వేణుగోపాల స్వామి మాట్లాడుతూ.. తెలంగాణ సామాజిక అభివృద్ధి కోసం అన్నివర్గాల ప్రజలు పరస్పర సహకారంతో సమిష్టిగా ముందడుగు వేయాలని కోరారు. తెలంగాణలో పేద ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలకు వ్యతిరేకంగా సాగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టారు. దేశంలో ప్రకృతి వనరులు, సామాజిక సంపదలు పేదల కంటే కార్పొరేట్ వర్గాలకే ఎక్కువగా చేరుతున్నాయన్నారు. తెలంగాణ రాగానే సమస్యలన్నీ పరిష్కారం కావని, నిరంతరం జాగరూకతతో తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. శాతవాహన యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ క్రిష్ణకుమార్ మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడం ద్వారా తెలంగాణ ప్రజలకు ఎంతో మేలు జరిగింది. అట్లాగే రైతు బంధు ఇవ్వడం ద్వారా ప్రతీ ఊరు, ప్రతి వ్యక్తి ఆర్థికాభివృద్ధికి దోహదపడింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఆసరి రాజు, పి. క్రాంతి కుమార్, బీఆర్ఎస్ విద్యార్థి నాయకుడు జక్కుల నాగరాజు, గుంజపాడు హరిప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, యువజన సంఘాల సమితి అధ్యక్షుడు శ్రీనివాస్, సాయికృష్ణ, అంజి, రేణుక వేణుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



### జేఈఈ మెయిన్స్ -2025 ఫలితాలలో

# మోషన్ ప్రభంజనం



**హనుమకొండ, ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలోకెల్లా అత్యంత ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్స్ – 2025 (సెషన్ –2) లో శనివారం వెలువడిన ఫలితాలలో మోషన్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన విజయాలు సాధించి జాతీయ స్థాయిలో విజయకేతనం ఎగరవేసినట్లు మోషన్ విద్యాసంస్థల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ ఫలితాలలో గుడి వంశీప్రియ AIR 1086(250 3100 23493) గుండబోయిన అశ్విత AIR 2235 (250311022 542),కొండపాక ప్రహర్షిత AIR 2876 (250310846976) ముడుతనపల్లి సహస్ర AIR 3186 (250310032106), భూర్ణ వర్షిని 3395 (250310314803) , జాటోత్ సునీల్ నాయక్ AIR 3456 (250310125631) రాపాక కృపాకర్ AIR 4876 (250310154191) ర్యాంకు, మరియు 22 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ కు అర్హత సాధించి మోషన్ కీర్తి ప్రతిష్టలు జాతీయస్థాయిలో నిలబెట్టడం జరిగిందని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఈ ర్యాంకులు సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందాని అభినందించారు. భవిష్యత్తులో మరింత అత్యుత్తమైన మార్కులు సాధించేలా విద్యార్థులు తీర్చిదిద్దామని ఆశభావం వ్యక్తం చేశారు.

# సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం

**● లయన్స్ చారిటబుల్ కంటి ఆసుపత్రిని ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



**హనుమకొండ, ఏప్రిల్ 19(పిసి డబ్ల్యూ న్యూస్):** సమాజ సేవ, నాయకత్వం, సంక్షేమ కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ అంకితమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. రెవెన్యూ కాలనీలో లయన్స్ చారిటబుల్ ఐ హాస్పిటల్ ను వరంగల్ పార్లమెంటు సభ్యుల డాక్టర్ కడియం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం అన్నారు. లయన్స్ క్లబ్ వారి సేవలు నిస్వార్థమైనవని పేర్కొన్నారు. లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వారు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు. ఉచిత కంటి పరీక్షలతో పాటు కంటి ఆపరేషన్ సేవలు అందించడం హర్షినీయం అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. లయన్స్ చారిటబుల్ సేవలు అభినందనీయమని భవిష్యత్‌లో మరిన్ని సేవలు విస్తృతం చేయాలని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకట్ రెడ్డి, లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, లయన్స్ స్థానిక ఇంచార్జ్ దీపక్ భట్టాచారి, అడ్వైజర్ వెంకటేశ్వరరావు లయన్స్ హాస్పిటల్ కోఆర్డినేటర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథం పెంపొందించడమే జీసస్ బోధన

**● రన్ ఫర్ జీసస్ కార్యక్రమం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోసెస్ సునీత -ఆనంద్ కుమార్**








**హనుమకొండ, ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** గూడ్ ఫ్రైడె, ఈస్టర్ పండుగలను పురస్కరించుకొని శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో భాగంగా ట్రై సిటీ ఫెలో షిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాజీపేట ప్రధాన బ్రిడ్జి నుండి సీబీసీ చర్చ్ వరకు మొదలైన జీసస్ ఫర్ రన్ యాత్ర లో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోసెస్ సునీత –ఆనంద్ కుమార్ పాల్గొని జీసెస్ ప్రవచనాలు చాలా ప్రవిత్రమైననవి సేవ నిరతిని త్యాగాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన భగవత్ స్వరూపులు జీసస్ అని అన్నారు,మానవాళి రక్షణ కోసం ఈలోకంలో జన్మించారని,అందరిని సమానంగా చూడాలని, ప్రేమ,కరుణ భావాలతో మెలగాలని,సేవతో ఉండాలని చెప్పిన కరుణమయుడ న్నారు.క్రైస్తవ్యుల ప్రక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా తోడుగా ఉంటుంది అని అన్నారు,రన్ ఫర్ జీసస్ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేసిన,పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ట్రై సిటీ క్రిస్టియన్ ఫెలో షిప్ సభ్యులు,వివిధ రాజకీయ నాయకులు, పాస్టర్స్,దైవ జనులు,సంఘ కర్తలు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బునియాడి కార్యకర్తల 3 రోజుల శిక్షణ సమ్మేళన్‌లో పాల్గొన్న ఎంపీ డా. కడియం కావ్య

**● ఆదివాసీలు, గిరిజనులు, రాజకీయంగా, సామాజికంగా ఎదిగినప్పుడే సమాజంలో సరైన గుర్తింపు వస్తుంది ● మోదీ పాలనలో అన్ని వ్యవస్థలనూ నాశనం! ● రాహుల్ గాంధీ దేశ ప్రజలను ఏకం చేయడానికి, వారికి న్యాయం చేయాలని పోరాటం ● వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**






**హనుమకొండ, ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏఐసిసి ఆదేశాల మేరకు తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హన్మకొండ హరిత కాకతీయ హెూటల్ లో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా బునియాడి కార్యకర్తల సమ్మేళన్ 3 రోజుల శిక్షణ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే లు రాంచంద్రు నాయక్, మురళి నాయక్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. దేశంలో హింసను, విద్వేషాన్ని వ్యాప్తి చేయడమే ఆర్ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతమని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మతం, దేవుడి పేరుతో బీజేపీ, ప్రధాని మోదీ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. దేశంలోని ప్రతి ఇంట్లోనూ దేవుడు ఉన్నాడు. కానీ మోదీ మాత్రం దేవుడు తన దగ్గరే ఉన్నట్టుగా ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. మోదీ పాలనలో అన్ని వ్యవస్థలనూ నాశనం సిహిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తున్నామని చెప్తూ బలహీనం చేస్తున్నారన్నారు. మణిపూర్ ఘటనపై పార్లమెంట్లు ఒక్కసారి కూడా మోడీ నోరు మెదపలేదన్నారు. మోడీ విభజించు – పాలించు అనే సూత్రం ఆధారం చేసుకొని పరిపాలన కొనసాగిస్తున్నాడని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఒక రాజకీయ నాయకుడే కాదు గొప్ప మానవతావాది అని ఎంపీ తెలిపారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలను ఏకం చేయడానికి, వారికి న్యాయం జరగాలని పని చేస్తున్నారని వెల్లడించారు. ఆదివాసీలు, గిరిజనులు, రాజకీయంగా సామాజికంగా ఎదిగినప్పుడే సమాజంలో సరైన గుర్తింపు వస్తుందని ఎంపీ అన్నారు. దేశంలోని గిరిజన ఆదివాసీల హక్కుల కోసం కాంగ్రెస్ ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు. ఒక్కో కాంగ్రెస్ కార్యకర్త ఒక్కో సైనికుల్లా పనిచేసి రాహుల్ గాంధీ గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి శిక్షణ తరగతుల కన్వీనర్ రాహుల్ బాలే, డా. తేజావత్ బెల్లయ్య నాయక్, ఏఐసిసి, పిసిసి ప్రతినిధులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

**● ఘనంగా.. ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల ఆత్మీయ సన్మాన సమ్మేళనం**

**● న్యాయవాదులను సన్మానించిన ఎంపీ డా. కడియం కావ్య**











**హనుమకొండ, ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** న్యాయవాదులకు కావలసిన హౌస్ ప్లాట్స్, జూనియర్ న్యాయవాదులకు స్టేఫండ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, అలాగే 41 సి ఆర్పిసి విషయంలో పార్లమెంటు దృష్టికి తీసుకువెళ్లి న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల ఆత్మీయ సన్మాన సమ్మేళనం సభ అధ్యక్షులు దాయం శ్రీనివాస్ సన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివిధ బార్ అసోసియేషన్ ల నుండి ఎలక్షన్ లో గెలిచిన న్యాయవాదులకు ఎంపీ కడియం కావ్య చేతుల మీదుగా శాలువాతో సన్మానించి, మెమొంటో అందజేసి ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. అనంతరం ఎంపీ కడియం కావ్య, ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల సంఘం నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బోర్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయకర్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వీరదాస్ వెంకటరత్నం, ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి లావుడే సిద్దు నాయక్, హనుమకొండ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మాతంగి రమేష్ బాబు, న్యాయవాదులు కొండపాకల కృష్ణ, నాగభూషణం, బండి మొగిలి, కలకోట్ల నిర్మల జ్యోతి, భాగ్యమ్మ, ముఖేష్ రమేష్ నాయక్ తదితరు న్యాయవాదులు పాల్గొన్నారు.



## ఆత్మ చైర్మన్‌ను కలిసిన పిసిడబ్ల్యూ రిపోర్టర్ చల్లా వేణు...





**కురవి, ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో మరిపెడ ఆత్మ కమిటీ చైర్మన్గా ఎన్నికైన నల్లు సుధాకర్ రెడ్డిని ఐజేయు జిల్లా అధ్యక్షుడు చిత్తనూరు శ్రీను తో పి సి డబ్ల్యూ రిపోర్టర్ చల్లా వేణు కుటుంబం మర్యాద పూర్వకంగా కలిశారు.

## చేపలు పట్టడానికి వెళ్లి.. బావిలో పడి బాలుడు మృతి...





**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని రేకుర్తి పరిధిలో గల బావిలో పడి బాలుడు మృతి చెందడం జరిగింది. అజ్మన్ అనే బాలుడు స్నేహితులతో కలిసి చేపలు పట్టేందుకు వెళ్లి బావిలో కాలుజారి పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. తనతో వచ్చిన స్నేహితులు భయపడి పరిగెత్తుకుంటూ వెళ్లి స్థానికులకు తెలపగా బావి వద్దకు స్థానికులు చేరుకొని చూసేసరికి బాలుడు మృతిచెందినట్లు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

## దళితులపై దాడి చేసిన వారిపై SC, ST అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి

**- అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య**



**చిట్యాల, ఏప్రిల్ 19(పీసీడబ్ల్యూ న్యూస్):** అంబేద్కర్ జయంతి రోజున సాయంత్రం దళితులు తీస్తున్న ర్యాలీని అడ్డుకొని దాడి చేసిన వారిపై SC, ST అట్రాసిటీ కేసులు నమోదు చేసి దుండగులను అరెస్టు చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దాడులు దౌర్జన్యాలు కులాల పేరుతో దూషించడం లాంటి సంఘటనలు అరికట్టుటలో సంబంధించిన అధికారులు విఫలం కావడం వల్ల వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల్ మండలం కుదురుమళ్ళ గ్రామంలో దళితులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సాయంత్రం ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో DJ పెట్టి తీయడం అవసరమా అని కులం పేరుతో దూషిస్తూ అగ్రకులాల వారు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్.మండల కోశాధికారి కనకం తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# సుధాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన జర్నలిస్టులు



**కురవి ఏప్రిల్ 19(పీసిడబ్ల్యూ న్యూస్) :** ఆత్మ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డిని టియుడబ్ల్యూజె (ఐజెయు) కురవి, సీరోలు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం కురవి మండల కేంద్రంలోని సీపీఐ నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినంద నలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షులు సి.హెచ్ శ్రీనివాస్, కురవి మండల అధ్యక్షులు గుంటి సురేష్, దాడుల నియంత్రణ జిల్లా కమిటీ కో కన్వీనర్ బేతమళ్ళ సహాదేవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పూర్ణ చందర్ రావు, సీరోలు మండల కోశాధికారి చల్ల వేణు, కమిటీ నాయకులు కొప్పుల శ్రీనివాస్, పర్శబోయిన మహేష్, సీపీఐ కురవి పట్టణ కార్యదర్శి తురుక రమేష్, సీపీఐ నాయకులు బుర్ర సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడండి...

**- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు**



**తిమ్మాపూర్,ఏప్రిల్19(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై పోరాడాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శనివారం తిమ్మాపూర్ మండలంలోని పలు గ్రామాల్లోని బూత్ కమిటీలను పరిశీలన జరిపి కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆనాడు అధికారంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. ఏడాదిక్రితం అధికారలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. రైతులకు, యువకులకు, మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మర్చిపోవడం ప్రభుత్వానికి తగదని అన్నారు. వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి బిజెపి కార్యకర్త ప్రజల్లో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూనే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలవడం కోసం ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత బిజెపి కార్యకర్తల పైన వున్నదని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జగదీశ్వరాచారి, మాజీ జడ్పీటీసి ఎడ్ల జోగిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,రామిడి మహేందర్ రెడ్డి, దుండ్ర మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు మంచి పోషణ ఆహారం తీసుకోవాలి

**చిట్యాల, ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోపువారి పల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్లో పోషణ పక్వాడ ప్రోగ్రాం కి సూపర్వైజర్ సునీత హాజరై గర్భిణీ స్త్రీలు బాలింతలు కిశోర బాలికలు పిల్లలు సహజంగా దొరికే పండ్లు ఆకుకూరలు పాలు గుడ్లు, చిరుధాన్యాలు రోజు వారి ఆహారంలో తీసుకోవాలని మరియు గర్భిణీ బాలింతల మానసిక ఆరోగ్యం గురించి వివరించారు జంక్ ఫుడ్స్ కూల్ డ్రింక్స్ చిప్స్ వంటి ఆహార పదార్థాలు పిల్లలకు ఇవ్వకుండా ఇంట్లో తయారు చేసిన ఆహార పదార్థాలను ఇవ్వాలని సూచించారు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు హ్యాండ్ వాష్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శారద హెల్పర్ సునీత ఆశా కార్యకర్త తల్లులు పిల్లలు పాల్గొన్నారు



# ఆత్మ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన నల్లు సుధాకర్ రెడ్డికి ఫోన్లో అభినందనలు తెలిపిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

- ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డిని శాల్వతో సన్మానించి అభినందించిన టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు చిత్తనూరు శ్రీనివాస్
- టియుడబ్ల్యూజే జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ బేతమల్ల సహదేవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆంగోజు పూర్ణ చారి.కురవి మండల అధ్యక్షులు గుంటి సురేష్



**కురవి ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** సుధాకర్ రెడ్డి మీరు గత 30 సంవత్సరాలుగా నిబద్ధతతో, నిజాయితీగా పోరాటాల నిర్వహించిన దానికి సరైన గుర్తింపు ప్రభుత్వ విప్ ఇవ్వడం అభినందనీయం. నేను తెలుగుదేశం ఎమ్మెల్యేగా గెలవడంలో, కాంగ్రెస్ అభ్యర్థిగా రెడ్యా నాయక్ ఎమ్మెల్యేగా గెలవడంలో, మిత్ర ధర్మాన్ని పాటించి మీరు వ్యక్తులు ఎవరైనా పార్టీ సిద్ధాంతమే మిన్నగా రెండు దఫాలుగా కాంగ్రెస్ అభ్యర్థి గా రామచంద్రనాయక్ గెలుపు కోసం పనిచేయడం, గెలవడంతో మీకు 'సరైన వ్యక్తికి సరైన పదవి ఇవ్వడం చాలా మంచి నిర్ణయం అని , ఆత్మ కమిటీ చైర్మన్ గా మీకు హృదయపూర్వకంగా అభినందనలు అన్నారు . **టి యు డబ్ల్యు జె ఆధ్వర్యంలో సన్మానం...** ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ఆశీస్సుల మేరకు మరిపెడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా టి యు డబ్ల్యూ జే మహ బాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కొరవి మండల అధ్యక్షులు గుంటి సురేష్ సీనియర్ పాత్రికేయులు సహదేవ్ పూర్ణ ల నాయకత్వంలో విలేకరులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా పేద ప్రజల హక్కుల కోసం పోరాడిన ఒక ప్రజానాయకుని తగినటువంటి గుర్తింపు ఈ పదవి అని ఇలాంటి గుర్తింపుని ఇవ్వడంలో నిజంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అభినందనీయుల అని కొనియాడారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టుల సేవలను గుర్తించి ఆత్మ చైర్మన్ గా నియమించడం ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కు గొప్పతనం అని వారి గౌరవాన్ని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు ఉపయోగపడే విధంగా పన్ని చేస్తానన్ని తెలిపారు.

# వక్ఫ్ సవరణకు నిరసనగా హైదరాబాద్ సభకు తరలిన ఎంఐఎం శ్రేణులు, ముస్లిం సంఘాల ప్రతినిధులు



**కరీంనగర్ జిల్లా, ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ముస్లింలపై అక్కసుతో తీసుకువచ్చిన నల్ల చట్టమైన వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా హైదరాబాద్ ఎంఐఎం పార్టీ జాతీయ కార్యాలయం ఆవరణ దారుస్సలాం మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి ఎంఐఎం పార్టీ శ్రేణులు, ముస్లిం సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు వేలాదిగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ... తమ పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ పిలుపుమేరకు ఉమ్మడి జిల్లాలోని మెట్ పల్లి, కోరుట్ల, జగిత్యాల, సిరిసిల్ల, వేములవాడ, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, పెద్దపల్లి, గోదావరిఖని, రామగుండం, మంథని, హుజురాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్, తదితర పట్టణాలతో పాటు కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లో నుంచి పెద్ద ఎత్తున వాహనాల్లో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా అఖిలభారత ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలి వెళ్లినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ముస్లింల ఆస్తులపై కన్నేసి కక్ష సాధింపు చర్యలలో భాగంగా, వక్ఫ్ సవరణ బిల్లును తీసుకొచ్చి ముస్లింలలో అభద్రతా భావాన్ని పెంచేందుకు కుట్ర చేస్తుందని గులాం అహ్మద్ హుస్సేన్ ఆరోపించారు. దీంతో ముస్లింలకు తీవ్రస్థాయిలో నష్టం చేకూర్చే విధంగా సవరణ బిల్లు తీసుకొచ్చి అప్పనంగా ఆస్తులను కేంద్ర ప్రభుత్వ పరిధిలో తీసుకునే కుట్రలను యావత్తు దేశవ్యాప్తంగా ముస్లింలందరూ, ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు ఏకమై తెలంగాణలో బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ సారథ్యంలో మూకుమ్మడి ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. త్వరలో కరీంనగర్ పట్టణంలో పెద్ద ఎత్తున వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాలతో బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు. ఈ సభను విజయవంతం చేసేందుకు ఉమ్మడి జిల్లా నుంచి ముస్లిం సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు సైతం తరలి వెళ్ళినట్లు తెలిపారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి: సుంకె రవిశంకర్ మాజీ ఎమ్మెల్యే

**గంగాధర ఏప్రిల్ 19( పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం బోయినిపల్లి గ్రామంలో ఈ నెల 27న వరంగల్‌లో జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జనాన్ని తరలించేందుకు నాయకులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలనిచొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కోరారు. శనివారం బోయినిపల్లి మండల ముఖ్య నాయకులతో మండల పార్టీ కార్యాలయం లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు.సభకు జనాన్ని తరలించేందుకు వాహనాలను అందుబాటులో సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.తెలంగాణ సాధనే ధ్యేయంగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుందని,ఈ సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరిగే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండగా నేడు రేవంత్ పాలనలో దుర్భిక్షం తాండవిస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పలు గ్రామాలలో ఐకేపీ సెంటర్ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం







**గంగాధర ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం చొప్పదండి మండలంలో రుక్మాపూర్, కొలిమికుంట, రాగంపేట, ఆర్నకొండ, చొప్పదండి, భూపాలపట్నం, వెదురుగట్ట గ్రామాల్లో ఐకెపి మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. నిర్వాహకులు రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, తాలు తప్ప పేరుతో వారిని ఇబ్బంది పెట్టొద్దని ఎటువంటి కోతలు విధించకుండా కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తూ రైతుల్లో భరోసా కల్పిస్తున్నామని, తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముమ్మాటికి రైతు పక్షపాత ధోరణిలో పరిపాలన కొనసాగిస్తుందన్నారు. పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను వారం రోజుల్లోనే వారి ఖాతాల్లో జమ చేస్తామన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోని మద్దతు ధర

- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు





**గంగాధర, ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యము అమ్మి మద్దతు ధర పొందాలని మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండలం లోని ముప్పిడిపల్లి, కోట్లనరసింహులపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. చొప్పదండి నియోజకవర్గం లోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలులో సమస్యలు ఏర్పడితే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తప్ప తాలు లేకుండా రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంగాధర మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, దోర్నాల శ్రీనివాసరెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుజరాత్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే గాంధీ కుటుంబంపై బీజేపీ కేసులు...

- ఈడీ కార్యాలయం ముందు యూత్ కాంగ్రెస్ ధర్నా
- పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నేత, జిల్లా ఆర్.టి.ఏ మెంబర్ పడాల రాహుల్







**హైదరాబాద్,ఏప్రిల్ 19(పీసీడబ్ల్యూ న్యూస్):** రాహుల్ గాంధీ, సోనియా గాంధీ మీద బిజెపి కుట్ర పూరితంగా ఈడి వారి అక్రమ కేసులతో గొంతు నొక్కే ప్రయత్నాన్ని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ అదేశానుసరం తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యలో హైదరాబాద్ లోనీ ఈడి ఆఫీస్ ను ముట్టడి కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డితో కలిసి పాల్గొన్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ, కరీంనగర్ జిల్లా మెంబర్ పడాల రాహుల్.ఈ సందర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ గుజరాత్ లో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి బిజెపి ఓటమి భయంతోనే ప్రజలను తప్పు దోవ పట్టించడానికి రాహుల్ గాంధీ, సోనియా గాంధీ గార్ల మీద తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందికి గురి చేస్తూన్నారని మండి పడ్డారు,ఈడి లాంటి ఎన్ని ఏజెన్సీలను ఉసగొల్పిన రాహుల్ గాంధీ, సోనియా గాంధీ గార్ల ప్రజల కోసం చేస్తున పోరాటాన్ని ఆపేలేరు, భారత దేశ యువత రాహుల్ గాంధీతో ఉన్నారు, బిజెపి ఎన్నికల హామీలో నిరుద్యోగులకు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తాం అని చెప్పి 11 సంవత్సరాల గడుస్తున్నాయి, సుమారు 22 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చినారో బీజేపీ నాయకత్వం చెప్పాలి అన్నారు, నల్ల ధనం తెచ్చి ప్రతి పేదవాడికి 15లక్షలు ఇస్తా అన్న మాట గాలికి వదిలేసింది నిజం కదా అని ప్రశ్నించారు, అబద్ధాల పునాదుల మీద ఏర్పడ్డ బీజేపీ ప్రభుత్వానికి గుజరాత్ ఎన్నికలో ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, అసెంబ్లి అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిందాన్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్

● భారత రాజ్యాంగం పరిరక్షణ పాదయాత్ర ● ఏఐసీసీ సెక్రటరీ, తెలంగాణ ఇంచార్జి,మాజీ ఎం.పీ విశ్వనాథన్ పెరుమాళ్‌కి స్వాగతం పలికిన ఆనంద్ కుమార్, నేనేతలు ● ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోసెస్ ఆనంద్ కుమార్







**హనుమకొండ, ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 48 వ డివిజన్ లో జై బాపు, జై భీమ్, జై సంవిందాన్ భారత రాజ్యాంగం పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏఐసీసీ సెక్రటరీ , తెలంగాణ ఇంచార్జి,మాజీ ఎం.పీ శ్రీ, విశ్వనాథన్ పెరుమాళ్ ఎంపీ కడియం కావ్య, జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కూడ చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మేయర్ గుండు సుధా రాణి, కార్పొరేటర్ అబూబాకర్ తో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోసెస్ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం దేశ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను ప్రజలందరికీ తెలియచేస్తూ, జాతిపిత మహాత్మా గాంధీ మరియు రాజ్యాంగ రచయిత అంబేద్కర్ త్యాగాలను తెలియచేస్తు ప్రజలను చైతన్యవంతం చేయడం కోసమే ఈ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలియజేశారు. మొదట అంబేద్కర్ మరియు గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసారు. రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కోర్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దంచికొడుతున్న ఎండలకు విలవిల్లాడుతున్న కాంట్రాక్టు కార్మికులు...

● హగ్ నుండి వచ్చే వారం రోజుల అధికారులు పని వేళలు మార్చడంలో ప్రాంతాల వారీగా కార్మికులను వేరు చేయడం దుర్మార్గం ● సింగరేణి యాజమాన్యం ఇచ్చిన నినాదం అందరికి సమానం కాదా? ● డివిజన్లో కాంట్రాక్ట్ కార్మికులకురెండు నెలలకు పైగా వేతనాలు ఇవ్వకుండా అధికారులు స్పందించడం లేదు






**రామగుండం,ఏప్రిల్19(పీసీడబ్ల్యూ న్యూస్):** రోజురోజుకు పెరుగుతున్న వేసవి ఎండల తీవ్రతకు కాంట్రాక్టు కార్మికులు అల్లాడిపోతున్న అధికారులు మాత్రం ప్రాంతాల వారీగా కార్మికులను విభజిస్తూ, కార్మికుల పట్ల వివక్షను చూపించడం దుర్మార్గం. సింగరేణిలో ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అనే నినాదాన్ని అధికారులే పాటించక పోగా, ప్రాంతాలవారీగా కార్మికులను విడగొడుతూ వివక్షను పాటించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. సింగరేణి హెడ్ ఆఫీస్ కొత్తగూడెంలో, ఇతర ప్రాంతాలలో గత పది రోజుల నుండి పని వేళలు మార్చినప్పటికీ రామగుండం ఏరియాలో మాత్రం అందుకు విరుద్ధంగా, పని వేళలు మార్చకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ టియుసిఐ గా ప్రశ్నిస్తున్నాం. ఒకవైపు ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తు, తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని మొత్తుకుంటున్న అధికారులు మాత్రం అవేవీ పట్టించుకోవడం లేదు. కాంట్రాక్టు కార్మికుల ప్రాణాలు అంటే అధికారులకు ఇంత చులకన ఎందుకు. పని వేళలు మార్చినంత మాత్రాన చేసే పని ఏమైనా తగ్గుతుందా ? అయినా ఎందుకు ఈ కార్మికుల పైన అధికారులు చిన్న చూపు. ప్రతి పనిలో కాంట్రాక్టు కార్మికుని ప్రాధాన్యత ఉన్న, వారి ఆరోగ్యాలను కాపాడటంలో మాత్రం అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు. ఈ ఎండల తీవ్రత వల్ల కార్మికులకు ఏదైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత అధికారులే వహించాలి. ఇప్పటికైనా ఏరియా జిఎం స్పందించి కార్మికుల ఆరోగ్య దృశ్య పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పని వేళలు మార్చాలని కోరుకుంటున్నాం. రామగుండం 1 డివిజన్లో కాంట్రాక్ట్ కార్మికులకు రెండు నెలలకు పైగా వేతనాలు చెల్లించకుండా అధికారులు కనీసం స్పందించడం లేదు ప్రతి నెల 7వ తారీకు వేతనాలు ఇవ్వాలని డైరెక్టర్ ఇచ్చిన ఆదేశాల సైతం ఆర్జీవన్ డివిజన్ అధికారులు తుంగలో తొక్కుతున్నారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న కాంట్రాక్టర్లు అధికారులు పెడచెవర పెడుతున్నారు వెంటనే ప్రతి నెల 7వ తారీకు వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల కాంట్రాక్టు కార్మికులందరిని ఐక్యం చేసి జిఎం ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలకు కూడా పిలుపునిస్తామని తెలియజేస్తున్నాము.

# అవసరమైతే మరిన్ని కొనుగోలు కేంద్రాల ఏర్పాటు...

● ప్రతి గింజను కొంటాం: మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి





**బెజ్జంకి,ఏప్రిల్19(పీసీడబ్ల్యూ న్యూస్):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తీసుకు వచ్చిన ప్రతి గింజను కొంటామని, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.బెజ్జంకి మండలం గుగ్గిల్ల, దాచారం, కల్లెపల్లి గ్రామాల్లో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రైతుల డిమాండ్ మేరకు వారి సౌకర్యార్థం మరిన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. **సీఎంఆర్ చెక్కుల పంపిణీ:** బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెక్కులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద 13వ విడతలో మండలానికి చెందిన 18 మందికి 5 లక్షల 56 వేల రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గ దామోదర్, బెజ్జంకి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్ రెడ్డి, లింగాల శ్రీనివాస్, బైరి సంతోష్, బైరి రాజేందర్, గూడెల్లి శ్రీకాంత్, కుమార్, మధుసూదన్, సందీప్, పర్శ సంతోష్,పులి సంతోష్,రాజు, రావుల నర్సయ్య, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళలకు ప్రాధాన్యం...

● మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్,ఏప్రిల్19(పీసీడబ్ల్యూ న్యూస్):** ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళా సంఘాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని అల్గునూరు, మహాత్మానగర్, రామకృష్ణ కాలనీ,తిమ్మాపూర్, ఇందిరానగర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభిస్తారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం ఆ క్రమంలోనే వ్యవసాయ రంగానికి సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులోనూ మహిళా సంఘాలకు పెద్దపీట వేస్తున్నదన్నారు. మహిళలు కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు మహిళా సంఘాలకు 50 శాతం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణా బాధ్యతలు అప్పగిస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్,జిల్లా సహకేంద్ర కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి,చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము,రమేశ్, తమ్మనవేణి రమేశ్ యాదవ్,గుంటి భూమయ్య,నగునూరి శ్రీనివాస్, ఎం.రవి, రెడ్డిగాని రాజు, కాత కొమురయ్య, కొమ్ము శ్రీనివాస్, కంది రవీందర్ రెడ్డి, వీణవంక రవి తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీం, జై సంవిదాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ డా. కడియం కావ్య

● మహాత్మా గాంధీ అంబేద్కర్ ఫోటోలు రాజ్యాంగం పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ప్రజలకు రాజ్యాంగ విలువలను తెలుపుతూ భారీ ర్యాలీ








**హనుమకొండ, ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. 48వ డివిజన్ దర్గా జంక్షన్ లో ఏఐసీసీ సెక్రటరీ, తెలంగాణా ఇంచార్జి విశ్వనాథన్ పెరుమాళ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. జై బాపు, జై భీం, జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ పాల్గొన్నారు. ఈసంధర్భంగా ఎంపీ డా.కడియం మాట్లాడుతూ%ౕ% కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, వ్యవస్థలను భారత రాజ్యాంగాన్ని కారాస్తూ ప్రజలకు కావాల్సిన సమాన హక్కులను స్వేచ్ఛలను అవమానపరుస్తూ పాలనసాగిస్తుందన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకొనే బాధ్యత అందరిపై ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడాలనే దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ మహాత్మా గాంధీ అనుసరించిన అహింస,శాంతి సిద్ధాంతాలను అస్త్రాలుగా చేసుకొని రాజ్యాంగంలోని ఆర్టికల్స్‌ను వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకుసాగుతుందని ఎంపీ డా.కడియం కావ్య వివరించారు.ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి,కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, ఎర్రబెల్లి స్వర్ణ, స్థానిక కార్పొరేటర్ లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# ధాన్యం అమ్మకాల్లో మోసాలకు గురికావొద్దు: రైతులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి...

**గన్నేరువరం,ఏప్రిల్19(పీసీడబ్ల్యూ న్యూస్):** రైతులు ధాన్యం అమ్మకాల విషయంలో మోసాలకు గురి కావొద్దని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం గన్నేరువరం మండలంలోని గన్నేరువరం, మాదాపూర్.హన్మాజీపల్లి, జంగపల్లి, గునుకుల కొండాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని నష్టపోవద్దన్నారు. ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన రైతులకు సూచించారు.ఈ కార్యక్రమాల్లో గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి,పార్టీ నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి, మాతంగి అనిల్, బొడ్డు సునీల్, జి.అంజి, పి.సంజీవ్, వెంకటి, శ్రీకాంత్ గౌడ్, పరిపూర్ణచారి,మార్గం మల్లేశం, ప్రదీప్.గుంటుక లింగయ్య, రాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ** ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణానికిశంకుస్థానమానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లిరాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని, అందులో భాగంగానే ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్టు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ తెలిపారు. శనివారం గన్నేరువరం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య పతేంద్ర భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉంచడమే కాకుండా అవసరమైన వసతులు కల్పిస్తున్నామ న్నారు. **సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ,** మానకొండూర్ నియోజకవర్గానికి 13వ విడతలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 48.80 లక్షల రూపాయలు మంజూరయ్యాయని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. శనివారం గన్నేరువరం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండలానికి చెందిన 21 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 13 విడతలో గన్నేరువరం మండలానికి చెందిన 21 మందికి 5 లక్షల 93 వేల రూపాయలు మంజూరైనట్టు తెలిపారు. అలాగే బెజ్జంకి మండలంలోని 18 మంది లబ్ధిదారులకు రూ 5.56 లక్షలు, ఇల్లంతకుంట మండలానికి చెందిన 23 మందికి రూ.6.20 లక్షలు,తిమ్మాపూర్ మండలానికి చెందిన 48 మందికి రూ.12.42 లక్షలు, మానకొండూర్ మండలానికి చెందిన 47 మందికి రూ 12.33 లక్షలు, శంకరపట్నం మండలానికి చెందిన 24 మందికి రూ.6.36 లక్షలు మంజూరైనట్టు వివరించారు.

# అనాథ పిల్లలకు దుబ్బాక సమర్థ మహరాజ్ ఆర్థిక సహాయం

**పాపన్నపేట ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మెదక్ జిల్లా పాపన్నపేటతల్లిదండ్రులు లేని అనాథ పిల్లల పట్ల దుబ్బాక శ్రీ సద్గురు స్వామి సమర్థ మహారాజ్ దాతృత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కుర్తివాడ గ్రామానికి చెందిన ముగ్గురు అనాథ పిల్లలకు దుబ్బాక శ్రీ సద్గురు స్వామీ సమర్థ మహరాజ్ శుక్రవారం రూ.11,000/- ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆశ్రమ తరపున కొత్త విషాంత్ గుప్తా తెలిపారు.ఈ సందర్భంగా విశాంత్ స్వామీ సమర్థ మహరాజ్ ఆర్థిక సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్, మధు సుధన్ చారి, పిల్లల మేనమామ కమలాకర్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ఐదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోల సమావేశం...

**● ప్రధానోపాధ్యాయురాలు కుమారి మేఘనకు పలువురి ప్రశంసలు**

**హుజురాబాద్,ఏప్రిల్19(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (హై స్కూల్) ఆవరణలోని ప్రాథమిక పాఠశాల యందు శనివారం రోజున ఐదో తరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశంజరిగింది. ఈ సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుమారి శనిగరపు మేఘన ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా, మాడుగుల ఫ్రాన్సిస్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ వేల్పుల రత్నం, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, స్థానిక పాత్రికేయుడు కేసరి. మధుకర్ రావు, పాఠశాల హిందీ స్కూల్ అసిస్టెంట్ మంగళపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథి మాడుగుల ఫ్రాన్సిస్ మాట్లాడుతూ... క్రమశిక్షణ తో పాటు సక్రమమైన విద్యను విద్యార్థులు అభ్యసించాలని చక్కటి విద్యతో విద్యావంతులు కావాలని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు కుమారి మేఘన ఈ పాఠశాలలో పనిచేయడం విద్యార్థుల అదృష్టమని, అలాగే మేఘన కూడా మంచి విద్యాబోధనతో, అంకుటీత దీక్షతో నాణ్యమైన విద్యను నాలుగో తరగతి, కొత్తగా ఐదో తరగతి విద్యార్థులకు బోధించిందని ,ఇంకా విద్యాబోధన చేస్తూ, వృత్తిలో మేఘన రాణించాలని, అంచెలంచెలుగా ఆమె ఎదగాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆశీర్వదించారు. మరో అతిథి అయిన రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ వేల్పుల రత్నం మాట్లాడుతూ... ప్రధానోపాధ్యాయురాలు అయినా కుమారి శనిగరపు మేఘన ఈ పాఠశాలలో కొత్తగా ఉద్యోగంలో చేరి ఒక కొత్త ఆలోచనతోటి ఐదవ తరగతి పిల్లలు పరీక్షలు రాసిన తర్వాత వారు మళ్ళీ ఆరో తరగతి చదవాలి కాబట్టి ఐదవ తరగతి విద్యార్థులకు పాఠశాల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని ప్రధానోపాధ్యాయురాలు మేఘనను కొనియాడారు. ఇంకా మేఘన సరికొత్త కార్యక్రమాలు, కొత్త విషయాలతో భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో చేయాలని పాఠశాల



అభివృద్ధికి, సరైన విద్యను విద్యార్థులకు అందించడం కోసం మా యొక్క సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మేఘన మొదటి పోస్టింగ్ హుజురాబాద్ ప్రాథమిక పాఠశాలకు కావడం చాలా సంతోషమని వేల్పుల రత్నం తెలిపారు. ఈ పాఠశాలలో 5వ తరగతి చదివిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మరొక అతిథి స్థానిక పాత్రికేయుడు కేసరి మధుకర్ రావు మాట్లాడుతూ..ప్రతి పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉన్నత చదువులు కాలేజీలో చదువుకోవడానికి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోల సమావేశం నిర్వహించుకుంటారని, కానీ ప్రధానోపాధ్యాయులైన కుమారి శనీగరపు మేఘన ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రభుత్వ హైస్కూల్ లో మరియు గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి చదువుకోవడానికి వెళ్తున్న విద్యార్థుల కోసం ఈ వీడ్కోల సమావేశం ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని అన్నారు."విద్య లేనివాడు వింత పశువు"అని విద్యార్థులు ఆరో తరగతి నుండి చాలా చక్కగా ఏకాగ్రతతో మంచి నడవడితో, క్రమశిక్షణతో బాగుగా చదువుకొని మీ తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని అన్నారు. తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను ఎల్లప్పుడూ గౌరవించాలని అలాగే చదువుతోపాటుగా విద్యార్థులు తమకు తోచిన రంగాలలో క్రీడలు, సాహిత్యం, నృత్యం, సంగీతం, పాటలు, నటన, తోపాటు విద్య మరియు వైద్య రంగంలో ప్రతిభ కనబరచి, తమ నైపుణ్యాన్ని చాటుకోవాలని అన్నారు. పాఠశాల హిందీ సబ్జెక్ట్ స్కూల్



అసిస్టెంట్ మంగళపల్లి సంపత్ మాట్లాడుతూ.... ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హుజరాబాద్ లో ఒకటో తరగతి నుండి 5వ తరగతి చదువుకొని పై తరగతి కోసం పోతున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుమారి శనిగరపు మేఘన గారిని, ముఖ్య అతిథులుగా వచ్చిన ఫ్రాన్సిస్ , అలాగే ఎన్నో సలహాలు సూచనలు అందిస్తున్న వేల్పుల రత్నం, అలాగే సమాజంలో జరుగుతున్న అన్ని విషయాలను ప్రజలకు చేరవేసే వార్తాపత్రిక మిత్రుడు కేసరి మధుకర్ రావుకి, అలాగే విద్యార్థినీ విద్యార్థులు పై తరగతికి పోతున్న సందర్భంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం పట్ల శుభాభినందనలు తెలియజేశారు. సంపత్ మాట్లాడుతూ.. కుమారి మేఘనా మేడమ్ జిల్లా డీఎస్సీలో మొదటి ర్యాంకు తెచ్చుకొని అక్టోబర్ మాసంలో ఇదే పాఠశాలలో పోస్టింగ్ తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మేఘన ముందు ముందు ఎంతో మర్యాదగా, వినయంగా, సమన్వయంతో, ప్రేమానురాగాలతో ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలని ఆశిస్తూ అభినందించారు.ఆ తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలైన కుమారి మేఘన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఆటపాటలతో రాణించాలని, క్రమశిక్షణతో చక్కటి చదువుతోపాటు తల్లిదండ్రులను, గురువులను పెద్దలను గౌరవించాలని, అలాగే మీ ప్రతిభను గుర్తించాలని ఆమె కోరారు. కార్యక్రమానంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు కేక్ కట్ చేసి విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.





## చిట్యాల మండల కేంద్రంలో ఘనంగా పోషణ పక్వాడ సంబరాలు

**చిట్యాల, ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** పోషణ పక్వాడ కార్యక్రమాన్ని మండల స్థాయి లో చిట్యాల రైతు వేదిక లో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి ముఖ్య అతిథి గా హాజరై ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలతో ప్రారంభించారు. కార్యక్రమం యొక్క ఉద్దేశ్యాన్ని గర్భం ధరించినప్పటి నుండి 1000 రోజుల వరకు తీసుకోవాల్సిన 6 ఆరోగ్య సూత్రాలపై అవగాహనా కల్పించారు. ఎంపీడీఓ జయశ్రీ మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత, ప్లాస్టిక్ కవర్స్ వాడొద్దు అనేసి ప్లాస్టిక్ నివారణ గురించి వివరించారు . ఎం ఆర్ ఓ హేమ హాజరై ఆడ మగ బేధం లేకుండా పోషకాహారాన్ని భుజించినట్లయితే ఒక ఆరోగ్యావంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని చెప్పారు. ఎం ఈ ఓ రఘుపతి హాజరై పిల్లలకు పునాది అంగన్వాడీ కేంద్రాలు అని మొదటి నుండే ప్రీ ప్రైమరీ నేర్పించి ప్రైమరీ పాఠశాల కు సంసిద్ధులు చేయాలని సూచించారు. ఎస్ ఐ హాజరై బాల్య వివాహాలు కాని పిల్లలను అమ్మడం కానీ కొనుక్కోవడం కానీ గ్రామాల్లో జరిగినపుడు మా దృష్టికి తీసుకురావాలని తెలిపినారు. మెడికల్ ఆఫీసర్ మౌనిక హాజరై గర్భం ధరించినప్పటి నుండి 2 సంవత్సరాల వయసు పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేయించుచు ప్రతి నెల బరువులు తీస్తూ టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ ఏర్పాటు చేసిన వివిధ ఆహార పదార్తాలా స్టాల్స్ అందిరిని ఆకట్టుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముగ్గురు గర్భవతులకు సీమాంతాలు, ఇద్దరు పిల్లలకు అన్నప్రాసన, ఐదుగురు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఐ సి డి ఎస్ సూపర్వైజర్ జయప్రద నిర్వహించగా ఏపీఎం మంజుల ,మాధవి సూపర్వైజర్ మండలం లోని 60 మంది అంగన్వాడీ టీచర్స్, ఆశాలు, కార్యదర్శులు హాజరైనారు.



# నూతన భూ చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

**● వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ● హనుమకొండ వడ్డేపల్లి సమీపంలోని వీ ఆర్ బాంక్వెట్ హాల్ లో హనుమకొండ మండల స్థాయి భూభారతి చట్టం, రైతుల చుట్టం అవగాహన సదస్సు ● సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు**

**హనుమకొండ, ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** నూతన భూ చట్టం భూభారతి ద్వారా భూసమస్యలు పరిష్కారమవుతాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు, భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం గురించి తెలియజేసేందుకే భూ భారతి చట్టం అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వడ్డేపల్లికి చెందిన రైతుల సమస్యలను పరిష్కరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ముందుకెళు న్నట్లు పేర్కొన్నారు. ధరణి పోర్టల్ వచ్చిన తరువాత రైతులు, భూ యజమానులు ఇబ్బందులు పడ్డారని, ఆ ఇబ్బందులను తీసేయడానికే ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చింద న్నారు. 26డివిజన్లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. అభివృద్ధి చేస్తుండగా సహకరించాలని కోరారు. డివిజన్లను అభివృద్ధి చేయడానికి తనతో పాటు అధికారులను వెంట తీసుకెళ్తూ అక్కడి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు



కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టం భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయాన్నారు. రాష్ట్రంలో భూసమస్యల పరిష్కరించేందుకు రైతులు, ప్రజలు, మేధావుల అభిప్రాయాలు, సూచనలతో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. పేదల సంక్షేమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు. రైతులు భూ యజమానులు ఏవైనా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ధరణిలో లేదని, కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో సమస్యలు, అభ్యంతరాలు తెలియజేసే అవకాశం కల్పించిందన్నారు. రైతులు, భూ యజమానులు భూభారతి చట్టం ద్వారా తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. తమ సమస్యలను హెల్ప్ డెస్క్ లో అందజేయవచ్చున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా భూభారతి చట్టంలోని అంశాలను ముద్రించిన



గోడప్రతులను ఆవిష్కరించారు. రైతులు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను శాలువాతో సత్కరించారు.కాగా హనుమకొండ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, భూ యజమానులు, ప్రజలు తమతమ భూసమస్యలు, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ అవగాహన సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులు, భూయజమానులు అడిగిన ప్రశ్నలకు భూభారతి చట్టం ద్వారా వాటికి ఉన్న పరిష్కారాలను తెలియజేస్తూ హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ సమాధానాలిచ్చారు. భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ఆర్డీవో చదివి వినిపించారు. చట్టంలోని వివరాలను తెలియజేసే కరపత్రాలను రైతులు, భూ యజమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, హనుమకొండ నాయబ్ తహసీల్దార్ రంజిత్ కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీలత, ఇతర అధికారులతో పాటు హనుమకొండ మండలంలోని వివిధ గ్రామాల రైతులు, భూయజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ పౌరుడు ఆత్మగౌరవం తో బ్రతికే స్వేచ్ఛను ఇచ్చిన మహనీయుడు డా. బి.ఆర్ అంబేద్కర్

**● క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తూ పార్టీ సిద్ధాంతాలను తెలియజేసేందుకే ఈ శిక్షణ కార్యక్రమం ● ఇంత మంచి అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి ● బునియాడి ఆదివాసీ కార్యకర్త సమ్మేళన్ శిక్షణ కార్యక్రమానికి హాజరైన మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి**




**హనుమకొండ, ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** సిద్ధాంతాలతో కూడిన రాజకీయ విలువలను కాపాడాలని, దేశంలో ప్రతీ పౌరుడు ఆత్మగౌరవం తో బ్రతికే స్వేచ్ఛను కల్పించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీని, అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ గొప్ప రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని గౌరవించుకోవాలి అనే ఉద్దేశ్యంతో చేపట్టిన శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఏఐసిసి ఆదేశాల మేరకు తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హన్మకొండ హరిత కాకతీయ హొటల్ లో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా బునియాడి కార్యకర్తల సమ్మేళన్ శిక్షణ కార్యక్రమానికి సభా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే లు రాంచంద్రు నాయక్, మురళి నాయక్, దొంతి మాధవ రెడ్డి గార్లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంపై చేస్తున్న దాడిని పేద వర్గాల పైన చేస్తున్న దాడిగా అభివర్ణిస్తూ జై బాపు జై బీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ చేపట్టారని అన్నారు. డా.బిఆర్ అంబెడ్కర్ రాజ్యాంగం ద్వారా సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయాల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పించారాని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లుతోనే ఈ రోజు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, సర్పంచ్ లుగా, ఎంపిటిసిలుగా అవకాశాలను అందుకోగలుగుతున్నామని అన్నారు. ప్రపంచ దేశాలన్నీ అంబెడ్కర్ ని ప్రపంచ మేధావిగా గుర్తిస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అంబెడ్కర్ ని ఆ స్థాయిలో గుర్తించడం లేదని అందుకు కులం అడ్డు వస్తుందని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయులు మహాత్మా గాంధీకి దేశంలో ఈ రోజు అవమానం జరుగుతుందని అన్నారు. బాపు వల్లనే దేశంలో ప్రజాస్వామ్యం ఫరిడ విల్లుతుందని, ప్రజలకు చెప్పేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రాజ్యాంగాన్ని భద్రంగా కాపాడుకుంటేనే రాజ్యాంగం మనల్ని భద్రంగా కాపాడుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కాపాడుకుంటేనే రాజ్యాంగం పదిలంగా ఉంటుంది, పేదలకు న్యాయం జరుగుతుందని, కాబాట్టే కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. బాపు,అంబెడ్కర్ గౌరవించుకోవాలి, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. అందులో భాగంగా నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమనికి హాజరైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, భరత్ చందర్ రెడ్డి, ఏఐసిసి శిక్షణ తరగతుల కన్వీనర్ రాహుల్ బాలే, బెల్లయ్య నాయక్, ఏఐసిసి, పిసిసి ప్రతినిధులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వక్ఫ్ సవరణ బిల్లు వ్యతిరేక బహిరంగ సభలో పాల్గొన్న ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్...



**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ లోని ఎంఐఎం కార్యాలయం ఆవరణ దారుస్సలాం మైదానంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన వక్ఫ్ సవరణ బిల్లు వ్యతిరేక బహిరంగ సభలో ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు సభకు హాజరైన ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్,ఎంఐఎం పార్టీ కార్యకర్తలు, పార్టీ నాయకులు, ముస్లిం సంఘాల ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ప్రగతిలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు..

**- పాల్గొన్న చొప్పదండి ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం**



**రామడుగు, ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోనిగోపాలరావు పేట శ్రీ ప్రగతి హై స్కూల్లో శనివారం సాయంత్రం ఉల్లాసం ఉత్సాహంగా వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.. ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జ్యోతి ప్రజ్జలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రేపటి భావిభారత పౌరులను తీర్చిదిద్దే విద్యా సంస్థ లు సమస్యలను గ్రామీణ ప్రాంతంలో కలిగి ఉండడం అదృష్టమని అన్నారు.. విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాలలో ప్రావీణ్యత సంపాదించుకొనే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు.. చొప్పదండి ప్రాంతాన్ని విద్య హబ్బుగా మార్చుటకు ప్రయత్నిస్తానని అన్నారు.. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను అలరించారు.. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల తిరుపతి వైస్ చైర్మన్ పిండి సత్యం రెడ్డి జిల్లాబీసీ సెల్ పులి ఆంజనేయులు గౌడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవాజి హరీష్ స్కూల్ కరెస్పాండెంట్ రాధాకృష్ణ డైరెక్టర్లు మునీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,భూమయ్య, శ్రీనివాస్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు..

## అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



**పరకాల, ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా.., పరకాల పట్టణంలోని జయడీలక్స్, కాకతీయ థియేటర్ల యందు ఫైర్ అధికారి వక్కల భద్రయ్య ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు శనివారంతో అరవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సినిమా థియేటర్ మేనేజర్, సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణ పై, ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారులు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఫైర్ extinguisher ఏర్పాటు చేసుకోవాలనీ, నిర్ధేశించిన సమయంలో వాటిని రీఫిల్ చేసుకోవాలని, హైడ్రెంట్స్ ,స్ప్రింక్లర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రెడియం (బయటకు దారి) సూచికలు అత్యవసర సమయం లో అందరికి కనిపించే విధంగా ఉండాలని సూచించారు. అలాగే Halogen దీపాలను వాడాలని, అత్యవసర సమయలో సిబ్బందికి, సెక్యూరిటీ సిబ్బందికి ఫైర్ స్టేషన్ నెంబర్ అందుబాటులో ఉంచి సమాచారం అందించాలని సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో పరకాల అగ్ని మాపక సిబ్బంది LF కృషుమార్, డ్రైవర్ సత్తయ్య ఫైర్మన్ సత్యం, దిలీప్ కుమార్ పాల్గొన్నారు.



# భూభారతి చట్టం ద్వారా వీలైనంత త్వరగా అధికారులు భూ సమస్యలను పరిష్కరించాలి

- మడికొండలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, తదితరులు
- పెంబర్తి, రాంనగర్ గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్
- మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ - వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







**హనుమకొండ, ఏప్రిల్ 19(పీసీడబ్ల్యూ న్యూస్):** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, ఈ చట్టం ద్వారా అధికారులు వీలైనంత త్వరగా భూ సమస్యలను పరిష్కరించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలోని ఆర్ఎన్ఆర్ గార్డెన్ లో భూభారతి చట్టం రైతుల చుట్టం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, కాజీపేట తహసిల్దార్ బావ్ సింగ్, ఇతర అధికారులు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తెచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్డీఓ రాథోడ్ రమేష్ వివరించారు. రైతులు, ప్రజలు అడిగిన పలు భూ సమస్యలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారం కోసం చట్టం తీసుకువస్తామని ఆనాడు ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధరణి స్థానంలో రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చారని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కష్టపడి భూభారతి చట్టాన్ని తెచ్చారని అన్నారు. డంపింగ్ యార్డ్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. మడికొండ వాసులకు డంపింగ్ సమస్య తీరబోతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చాడంటే మడమ తిప్పకుండా పనిచేస్తారని పేర్కొన్నారు. రైతు భరోసా అందిస్తామని హామీ ఇచ్చి అమలు చేశామన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని ఇచ్చినట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులు అహర్నిశలు కష్టపడ్డారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు, భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా అభిప్రాయాలను సేకరించి భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. రైతులకు పైసా ఖర్చు కాకుండా భూభారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చారని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలనేదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు మేరకు పాలకులం కాకుండా సేవకులుగా పనిచేస్తున్నామని అన్నారు. ధనికుల మాదిరిగానే రాష్ట్రంలోని పేదలు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భూభారతి చట్టం ద్వారా ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ధరణి పోర్టల్ ద్వారా సమస్యలను పరిష్కరించుకునే అవకాశం లేనందున అధికారులు కూడా ఏమీ చేయలేకపోయారని అన్నారు. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం కోసం తహసిల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ల ద్వారా పరిష్కరించుకోవచ్చ న్నారు. అందరి ఆశీర్వాదాలతో తనను ఎమ్మెల్యేగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. వీలైనంత త్వరగా రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సదస్సులో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి విస్తృత అవగాహన కల్పించేందుకు సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి సర్వే అనేది కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. సర్వే లేకపోవడం కారణంగా భూ సమస్యలు తలెత్తుతున్నాయని, ఒక ఏరియాలో పొజిషన్ ఉండి పాస్ బుక్ మరో ఏరియాలో చూపించడం ద్వారా సమస్యలు వస్తున్నాయన్నారు. ఉన్న విస్తీర్ణం కంటే తక్కువ భూమి ఉన్నట్లు రావడం వలన ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ఇలాంటివన్నీ కూడా భూభారతి చట్టం ద్వారా సవరించుకోవడానికి, వాస్తవ రికార్డులను కలిగి ఉండడానికి దోహద పడుతుందన్నారు. త్వరలో భూ భారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించి క్షేత్రస్థాయిలో సర్వే చేసి తప్పులను సవరించుకునే రికార్డులో నమోదు చేసుకునే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. అర్బన్ ప్రాంతం కావడంతో సాదాబైనామా జరగలేదని, భూభారతి ద్వారా రూరల్ ఏరియాలో సాదాబైనామా కోసం ఇంతకు ముందు దరఖాస్తు చేసుకున్న వారికి సవరించుకునే అవకాశం ఉందన్నారు. దీంతో అనంతరం రైతు భరోసా, ఇతర ప్రభుత్వ పథకాలు అందే అవకాశం ఉందన్నారు. మ్యూటేషన్ , సక్సేషన్ వంటి వాటిలో కూడా భూభారతి చట్టంలో అంశాలు ఉన్నాయని అన్నారు. భూమి కి సంబంధించిన ఆర్డర్ల విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్, ఆ తదుపరి సీసీఎల్ఏకు అప్పీల్ తెలియజేయవచ్చున్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే అవగాహన సదస్సులో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్, లేదంటే తహసిల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ల వద్ద విజ్ఞప్తులను అందజేయవచ్చునని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. హసన్ పర్తి మండలంలోని పెంబర్తి, ఐనవోలు మండలంలోని రాంనగర్ గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో బేస్ మెంట్ వరకు నిర్మాణాలు పూర్తయిన వారికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా కాజీపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే, కలెక్టర్ అందజేశారు. కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి పిఎసిఎస్ చైర్మన్ ఉదయ్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాలకు చెందిన రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

# ధరణి సమస్యలు భూ భారతితో పరిష్కారం

- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి





**ఇల్లంతకుంట,ఏప్రిల్19(పీసీడబ్ల్యూ న్యూస్):** రైతులు అనుభవిస్తున్న ధరణి బాధలను భూ భారతి తీరుస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ధరణి చట్టంలోని లోపాలు, లొసుగుల వల్ల రైతులకు అన్యాయం జరిగిందని, ఏళ్లతరబడిగా రైతులు ధరణి బాధలు అనుభవించాస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం వల్ల ధరణి బాధలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. రైతుల బాధలు తీర్చేందుకే భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని ఆయన వివరించారు. నిపుణుల సలహాలు, సూచనలు, సుదీర్ఘ సమీక్షల అనంతరమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని వెల్లడించారు. భూ సమస్యలతో బాధపడే వారంతా చట్టాన్ని సద్వినియోగం చేసుకొని భూహక్కులు పొందాలని ఆయన కోరారు. ఈ విషయంలో అవసరమైన రైతులకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని ఆయన వివరించారు.భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ వెల్లడించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు కోసం భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. ధరణిలో దొర్లిన తప్పులను ఇప్పుడు సవరించుకునేందుకు అవకాశం లభిందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చెయడానికి ముందు భూముల సర్వే ఉంటుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేస్తారని,భూమి హక్కులు ఎలా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేస్తారని వివరించారు. మ్యాప్ జియో ట్యాగింగ్ తో పాస్ బుక్కులు జారీ చేస్తామని తెలిపారు. భూ సమస్యల పరిస్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, రిజిస్ట్రేషన్ అనంతరం భూధార్ కార్డుల జారీ చేస్తుందని తెలిపారు. ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు ఉంటుందని వివరించారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వర్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం భూ భారతి కి ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ అవగాహన సదస్సులో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, తహసిల్దార్ ఎం.ఎ ఫారూక్, అధికారులు సిబ్బంది, రైతులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బార్ అసోసియేషన్ సీనియర్ ఈసీ మెంబర్‌గా నిర్మల జ్యోతి ఏకగ్రీవ ఎన్నిక

**హనుమకొండ, ఏప్రిల్ 19(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇటీవల జరిగిన వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో.. వరంగల్ బార్ అసోసియేషన్ సీనియర్ ఈసీ మెంబెర్ గా కలకోట్ల నిర్మల జ్యోతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వరంగల్ బార్ అసోసియేషన్ సీనియర్ ఈసీ మెంబర్ గా ఎన్నికైన కలకోట్ల నిర్మల జ్యోతిని వరంగల్ బార్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది.నిర్మల జ్యోతి మాట్లాడుతూ.. నన్ను గుర్తించి, వరంగల్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో తనను సీనియర్ ఈసీ మెంబర్ గా ఎన్నుకున్నందుకు వరంగల్ బార్ అసోసియేషన్‌కు, అధ్యక్ష, కార్యదర్శులకు, అసోసియేషన్ టీంకు, తాజా మాజీ వరంగల్ బార్ అసోసియేషన్ కు తోటి మహిళ న్యాయవాదులకు, ఎం ఎల్ ఎఫ్ న్యాయవాదులకు, అదేవిధంగా శనివారం హనుమ కొండ జడ్పీ హాల్‌లో ఎస్సీ, ఎస్టీ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో తనను సన్మానించిన ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులను, ఎం ఎల్ ఎఫ్ సీనియర్, జూనియర్ న్యాయవాదులకు వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్‌కు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్య వాదాలు, వందనాలు తెలియజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఎన్నిక తో తనపై మరింత బాధ్యత పెంచిందని, వరంగల్ బార్ అసోసి యేషన్ అభివృద్ధి కోసం, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నిర్మల జ్యోతి పేర్కొన్నారు.



